తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
30 నవంబర్ 2024
పేజీలు : 08



# రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

11లో..





- మాది రైతు ప్రభుత్వం, రైతాంగం సంక్షేమానికి పెద్దపీట వేశాం
- రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెట్టిన ఖర్చు 54,280 కోట్లు
- ఇందులో ఉచిత విద్యుత్ సబ్సిడీకి 10,444 కోట్లు
- పంటల బీమా పథకానికి 1,300 కోట్లు
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మాది రైతు ప్రభుత్వమని, రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖమంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవధిలోనే 54,280 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన పేర్కొన్నారు. అందులో 10,444 వేల కోట్లు వ్యవసాయానికి అందిస్తున్న ఉచిత విద్యుత్ సబ్సిడీకి కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. శనివారం మహబూబ్ నగర్‌లో రైతుపండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లను సహచర శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్‌లతో కలసి ఆయన సభాస్థలిని, ఏర్పాట్లను పరిశీలించారు. రైతుపండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖా స్థాల్స్ ను అందరితో కలిసి సందర్శించారు. ఈ స్థాల్స్‌లలో ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్దతిలతో కూడిన వ్యవసాయ విధానాలు, పంట నిర్వహణ వంటి అంశాలను

## మెదక్‌లో ఘనంగా ‘దీక్షా దివస్’

### తెలంగాణ తల్లి చిత్రపటానికి అమరవీరుల స్తూపానికి పూలమాలతో నివాళులు





### కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 29 (జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం దీక్షా దివస్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు బట్టి జగపతి మల్లికార్జున గౌడ్, నాయకులు తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ అంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి ‘దీక్షా దివాస్’ను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి, చిత్రపటానికి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలాభిషేకం చేశారు, దీక్ష దివాస్ వద్ద ఉద్యమం సమయంలో చేసిన పోరాటాల చిత్రపటాల గ్యాలరీని ప్రారంభించి ఫోటోలను వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ప్రాణాలకు తెగించి కొట్లాడారని అన్నారు.

## స్మశానవాటికను కబ్జా చేస్తే ఖబర్దార్

### రంగూడ స్మశానవాటిక కబ్జాపై ప్రజల ఆగ్రహం
### కబ్జా స్థలం కాపాడాలని తహసిల్దార్‌కు వినతి



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 29 (జనం సాక్షి )
పటాన్ చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ స్మశాన వాటికను కబ్జా చేయాలని చూస్తే ఖబర్దార్ అని బీరంగూడ ప్రజలు హెచ్చరించారు. బీరంగూడ స్మశాన వాటిక కబ్జాపై శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్ స్థానిక ప్రజలతో కలసి తహసిల్దార్ గీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీరంగూడ స్మశానవాటిక తప్పుడు ద్దస్తావేజులు సృష్టించి కొంతమంది ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారన్నారు.




# చరిత్రలో నీ మరకలు చేరగవు రేవంత్..!



### కేసీఆర్ పోరాట త్యాగంతోనే తెలంగాణ సాకారం

- కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు మోసం చేయడంతోనే కేసీఆర్ ఆమరణ దీక్ష
- ప్రజలు ఉద్యమిస్తుంటే పదవుల పట్టుకొని వేలాడారు
- భవిష్యత్ బీఆర్ఎస్‌దే, ఉద్యమ కారులకే పెద్దపీఠ వేస్తాం
- దీక్ష దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు

సిద్దిపేట బ్యూరో
నవంబర్ 29 (జనంసాక్షి)
తెలంగాణ చరిత్రలో కేసీఆర్ సువర్ణాక్షరాలతో నిలిచిపోయాడని, తెలంగాణ వ్యతిరేకిగా రేవంత్ రెడ్డి చెరగని మరకగా నిలిచిపోయాడని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు..దీక్ష దివస్ కార్యక్రమంను పురస్కరించుకుని జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో హరీశ రావు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ కోసం ప్రజలు ఉద్యమిస్తుంటే..ఉద్యమ కారులపై తుపాకీ ఎక్కుపెట్టిన ఘనత, అమరులకు నివాళి అర్పించని ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.

మిగతా9లో



## చేర్యాల ప్రాంత ఆకాంక్ష తెలియజేయడానికే ప్రజాసంకల్ప దీక్ష

### జేఏసీ మండల కన్వీనర్ చెరుకు రమణా రెడ్డి

కొమురవెల్లి (జనంసాక్షి)

చేర్యాల ప్రాంత ఆకాంక్షను భౌగోళిక పరిస్థితులను తెలియజేయడానికే నేడు 30న చేర్యాల అంగడి బజారులో ప్రజాసంకల్ప దీక్ష చేస్తున్నామని అధిక సంఖ్యలో తరలి రావాలని జేఏసీ మండల కన్వీనర్ చెరుకు రమణా రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతం యొక్క అస్తిత్వం ఉనికి కోసం జరిగే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన పోరాటంలో కొమురవెల్లి మండల ప్రజలు ముందు భాగంలో ఉండి ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకపోయి రెవెన్యూ డివిజన్ సాధించుకునేలా జేఏసీ పోరాడుతుందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న ప్రజాసంకల్ప దీక్షకు అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, ఇంటికొకరు చొప్పున పాల్గొని ప్రజా సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏదుల గణేష్, ఏరబోయిన స్వామి, ర్యాకం ప్రభాకర్, ఎల కనకలక్ష్మి, కంకణాల దుర్గయ్య, మల్లం శ్రీనివాస్, మాట్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి ప్రజా సంకల్ప దీక్షకు కుల సంఘాలు తరలి రావాలి

### చేర్యాల ప్రాంత కుల సంఘాల జేఏసీ పిలుపు

చేర్యాల నవంబర్ 29 (జనంసాక్షి) :

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో కుల సంఘాలు కీలకపాత్ర పోషించాలని కుల సంఘాల జేఏసీ ప్రతినిధి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి యాదగిరి, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..చేర్యాల ప్రాంత అస్తిత్వం ఉనికి కోసం అన్ని కుల సంఘాలు ఏకమై చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. 30న నేడు చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగే ప్రజా సంకల్ప దీక్షకు నాలుగు మండలాల కుల సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు తడక లింగమూర్తి, గౌడ సంఘం నాయకులు అంబటి అంజయ్య గౌడ్,కురుమ సంఘం నాయకులు జంగిలి యాదగిరి, రెడ్డి సంఘం నాయకులు మిట్టపల్లి నర్సిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల ఇసాక్, సనవాల ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్, రైతు సంఘాల సమన్వయ కర్త కత్తుల భాస్కర్ రెడ్డి, జేఏసీ మండల నాయకులు పోతుగంటి ప్రసాద్, మద్దూరి కనకయ్య, పాల్గొన్నారు.

## నేడు రైతులకు అవగాహన కార్యక్రమం

కృష్ణ నవంబర్ 29 (జనం సాక్షి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన, నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనా దినోత్సవ ఉత్సవాలను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నందు 30 తేదిన ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా రైతుల కు నేడు వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో ఉన్న నూతన మెలకువలు మరియు కొత్త వంగడాలు ప్రదర్శన (150 స్టాల్స్ ) మరియు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమానికి వెళ్ళుటకు నేడు ఐనాపూర్, కున్సి, కుసుమూర్తి, హిందూపూర్, మూడుమాల్, గ్రామాల నుండి ఉదయం 11:00 గంటలకు బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఇట్లు క్రిష్ణ వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## ప్రోటోకాల్ పాటించని మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి..!

హుస్నాబాద్ (జనంసాక్షి):

హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సందర్భాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరికి జీ మెయిల్ ద్వారా ఫిర్యాదు పంపిచి, హుస్నాబాద్ ఆర్డీవో కి సమీకృత కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంలో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరును శిలాఫలకాల్లో క్రింది వరుసలో పెట్టి అవమానపరుస్తూ, అవహేళన చేస్తున్నారని ఇది ప్రోటోకాల్ వ్యతిరేకమని కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం రోజున హుస్నాబాద్ మున్సిపల్



కార్యాలయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా శిలాఫలకంపై బండి సంజయ్ కుమార్ పేరును కింద వరుసలో ఉంచి, ఒక్క వైపు బండి సంజయ్ కుమార్ ని కార్యక్రమానికి ఆహ్వానించమని, ప్రచారం చేసి,శిలాఫలకంపై విశిష్ట అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు పెట్టి, కింద బండి సంజయ్ కుమార్ పేరు పెట్టారు. శిలాఫలకంపై కింద వరుసలో వారి పేరును పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క వేళ ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరవుతే, ప్రారంభికులు రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారు కానీ పోన్నం ప్రభాకర్ ఎట్లా అవుతారని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే బండి సంజయ్ కుమార్ ను ప్రోటోకాల్ ను పెట్టారని తెలిపారు. మున్సిపల్ అధికారులు ఏర్పాట్ చేసిన ఫ్లెక్సీలో బండి సంజయ్ కుమార్ ఫోటో పైన చిన్నగా పెట్టి, ఇదే ఫ్లెక్సీలో ప్రోటోకాల్ లేని మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు ఫోటో, మాజీ ఎంపిపి ఫోటో ను చేర్చి, ప్రోటోకాల్ కు వ్యతిరేకంగా మునిసిపల్ కమిషనర్ వ్యవహరించరన్నారు. ఒక్క ప్రభుత్వ అధికారి అయి ఉండి కొందరు నాయకుల చెప్పుచేతల్లో కమిషనర్ నడుచుకుంటు అత్యున్నత స్థాయిలో ఉన్న సంజయ్ ని అమర్యాదగా చూస్తే భారతీయ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. భారత ప్రభుత్వంలో కీలకమైన, అత్యున్నత స్థాయి పదవిలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని అగౌవపరచడం చట్టరీత్యా నేరంగానే భావిస్తూ, ప్రోటోకాల్ నిబంధనలు ప్రకారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు ,ఆర్డీవో కు భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ నాయకులు న్యాలం సందీప్, బీసా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భక్తి భావంతో అయ్యప్పలకు అన్నప్రసాదం చేస్తే మహాపుణ్యం

- అయ్యప్ప మాలలు భక్తి భావాన్నిహిందూ సంప్రదాయాన్ని పెంపొందిస్తాయి
- అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త

చేర్యాల నవంబర్ 29 (జనంసాక్షి) :

పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాదం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నామని, తోటి వారితో సోదర భావంతో మెలిగి ప్రేమ దయ మానవత్వం కలిగి ఉండటం అయ్యప్ప మాల ధారణ ముఖ్య ఉద్దేశమని అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్న అన్నప్రసాద కార్యక్రమాన్ని శు క్రవారం ఆంజనేయులు గుప్త, కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వివిధ దేవత మాల ధారణ స్వాములకు మకర జ్యోతి దర్శనం కు వెళ్లే వరకు ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాదం చేయడానికి ముందుకు వస్తున్న భక్తులను చూస్తుంటే హర్షనీయం అభినందనీయ మన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో మాల ధారణ స్వాములు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. మాల ధారణ స్వాములకు చేసే అన్నప్రసాదం ఎంతో సత్ఫలితాలనిస్తుందన్నారు. అయ్యప్ప మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. అయ్యప్ప స్వామి కరుణా



కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నట్లు ఆంజనేయులు గుప్త తెలిపారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం చేయాలనుకునే దాతలు ఆలయ కమిటీని లేదా ఫోన్ :95730 62806, 991-221-4403 ను సంప్రదించాలని ఆంజనేయులు గుప్త సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్‌కు వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

సదాశివపేట నవంబర్ 29(జనం సాక్షి).

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన దీక్ష దివాస్ దీక్షకు సదాశివపేట మండల



టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు సంగారెడ్డికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని, గత పది సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి, ప్రజల మనసుల్లో స్థానం దక్కించుకున్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దీక్ష దివాస్ కార్యక్రమానికి బయలుదేరిన వారిలో మాజీ ఎంపీపీ తోట యాదమ్మ, మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుమిత్ర సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సునీత సుధాకర్, సత్యనారాయణ, మాధవరెడ్డి, అహమద్, సంతోష్ గౌడ్, రవి, అల్లం లలిత, మాజీ సర్పంచులు, నవీన్, లక్ష్మారెడ్డి, శ్రీహరి, నల్లల్ల కుమార్, హనుమంత్ రెడ్డి, దశరథ్, శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సౌట వాగును ఆక్రమిస్తున్న వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

### వాగును దారి మళ్లిస్తున్న ప్రైవేటు వెంచర్ యాజమాన్యులు

సదాశివపేట నవంబర్ 29(జనంసాక్షి)

సదాశివపేట మండల పరిధిలోని నందికంది, వెల్టూరు గ్రామ మధ్య దారిలో వెలసిన శుభ గృహ, యోషిత ఇన్ఫ్రా, జె గ్రూప్ వెంచర్ల పక్కన గల సర్వేనెంబర్ 421, 425, 426, 427,435, 436లో భూముల ప్రక్కన ఉన్న సౌటా వాగు ఎన్నో ఏళ్ల నుండి ప్రవహిస్తుండగా, వెంచర్ల యాజమాన్యులు వారి స్వలాభం కోసం వెంచర్ మధ్యలో ఉన్న వాగును దారి మళ్లిస్తున్నందున, భవిష్యత్తులో శివారులోని తన భూములు పంట నష్టపోయే ప్రమాదం ఉన్నదని, దీనిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు సదాశివపేట తాసిల్దార్ సరస్వతి, అదేవిధంగా అధికారికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాజు, మల్లేశం, వెంకటేశం, బాలయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు
- మాగనూరు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మాగనూరు నవంబర్ 29 (జనంసాక్షి)**

గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతు మాగనూర్ తాహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం రోజు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తాహసిల్దార్ సురేష్ కుమార్‌కు డీమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్




ఆంజనేయులు, సినియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ..కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, కోడి గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. మాగనూరు మండల కేంద్రంలో ఫుడ్ పాయిజన్ కారణంగా ఏజెన్సీ రద్దు చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేసారు. రద్దు చేసిన ఏజెన్సీని పునరుద్ధరించాలని, నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం అందివ్వాలని, అవసరమైన వంట గ్యాస్ ను సబ్సిడీకి ఇవ్వాలని గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వ రాదని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు మైముద, ఉమాదేవి ,సుమిత్ర, దండులక్ష్మి, సారా, గంగమ్మ, శాంతమ్మ, తిప్పమ్మ, నాగేంద్రమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మోడల్ స్కూల్‌లో ఫిర్యాదుల పేటిక ఆవిష్కరణ



**పెబ్బేరు నవంబర్ 29 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా శుభలక్ష్మి విద్యార్థినులకు శుక్రవారం ఆత్మ రక్షణ పెట్కన, అమ్మాయిల వ్యక్తిగత ఇబ్బందుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రిన్సిపాల్‌కు కానీ అందుబాటులో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా పేర్కొన్నారు. అమ్మాయిలు చెప్పుకోలేని సమస్యలు ఏవెట్కనా వుంటే ఫిర్యాదుల పేటికలో ఒక ఉత్తరం రూపంలో రాసి వేయాల్సిందిగా చెప్పారు. ఆ తర్వాత గ్రీవియెన్స్ బాక్స్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని...ఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్బర భారత్‌లో భాగంగా జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలని...ఏమయినా సమస్యలు వుంటే ఉపాధ్యాయులకు చెప్పాలని తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగమ్మ, విజయ లక్ష్మి, సుమిత్ర, నాగమణి ,కమలాకర్‌లు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు బోధన వడ్డింపులపై శుక్రవారం ప్రత్యేకంగా తహసిల్దారు లక్ష్మి డిసిడిఓ సుబ్బలక్ష్మి ఆర్ఐ రాఘవేంద్రరావు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు మెనూ అమలుతీరును నాణ్యత పరిశీలించారు. కేజీబీవీ ఎస్ఓ పద్మను ఇక్కడ తీసుకున్న జాగ్రత్తలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- అనాధగా మిగిలిన ఇద్దరు పిల్లలు
- వీడిన హత్య కేసు మిస్టరీ
- డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

**బిజినేపల్లి నవంబర్ 29 (జనం సాక్షి)**

ప్రియుడి మోజులో పడి ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను హత్య చేసిన సంఘటన బిజినేపల్లి మండలలో కొద్ది రోజులక్రితం చోటు చేసుకున్నది అత్యగవించిన సంఘటనపై పోలీసులు విచారణ చేసి దోషులను నిర్ధారించి శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో డిఎస్పీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి బుర్రి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. తూడుకుర్తి గ్రామానికి చెందిన జగదీష్ కీర్తి ఇద్దరూ భార్యాభర్తలు వీరికి 2011న ప్రేమగా చేసుకున్నారు వీరికి 12 సంవత్సరాల కుమారుడు సాయి అక్రాంతు 9 సంవత్సరాల ధృతి శరణ్య కుమార్తె ఉన్నారు తండ్రి లక్ష్మయ్య టీచర్గా పని చేస్తూ మృతి చెందగా వారి ఉద్యోగం కుమారుడైన జగదీష్ కు అటెండర్ ఉద్యోగం ఇచ్చారు ఆయన ప్రస్తుతం బిజినపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు ఈ క్రమంలో అతని భార్య కీర్తి కల్వకుర్తికి చెందిన ఎస్‌బిఎం రియల్



ఎస్టేట్ సంస్థలో సేల్స్ మెన్‌గా పనిచేయుటకు వెళ్ళింది అక్కడ గుడ్ల నర్వ గ్రామానికి చెందిన నాగరాజు అనే అతను పరిచయమయ్యాడు ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది దీనితో ఇరు కుటుంబాల మధ్యన గొడవలు జరిగినవి గ్రామ పెద్దమనుషుల సమక్షంలో నచ్చజెప్పిన కీర్తి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు ఎలాగైనా తన భర్తను జగదీష్ ను అడ్డు తొలగించుకోవాలని పథకం రచించింది ఈనెల 24వ తేదీన దేవుని దర్శనం పేరిట తన అత్తగారిల్లు అయిన తూడుకుర్తి గ్రామానికి తీసుకువెళ్లింది ప్రియుడు నాగరాజు తో కలిసి మందు కలిపిన కళ్ళు తాపించి జగదీష్ స్పృహ కోల్పోయిన తర్వాత పక్కన ఉన్న కేఎల్ఐ కాల్వ దగ్గరికి తీసుకుపోయి నాగరాజు అతను స్నేహితుడు సాయంతో హత్య చేసి కేఎల్ఐ కాలువలు పడేశారు మరుసటి రోజు 25 తారీఖున స్థానికులు డెడ్ బాడీ కనిపించగా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇచ్చారు పోలీసులు అనుమానస్పదంగా కేసు నమోదు చేశారు మృతుని తరుపున బంధువులు ఫిర్యాదు చేయగా భార్య కీర్తిని అదుపులో తీసుకొని విచారించగా హత్య నేనే చేపించానని పూర్తి వివరాలు వెల్లడించింది. ఈ కేసులో శుక్రవారం నించితులైన కీర్తి నాగరాజు సాయికుమార్ పద్మ వారికి సహకరించిన కుట్రలో భాగమైన శివ సుధాకర్ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని వారు తెలిపారు పరారీలో ఉన్న మోహన్ గౌడ్ ను వెంటనే అరెస్టు చేస్తామని వారు తెలిపారు సమాజంలో శారీరిక సుఖానికి అలవాటు పడి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఈ ప్రెస్ మీట్‌లో సీఐ కనకయ్య గౌడ్. బిజినేపల్లి ఎస్సై కే శ్రీనివాసులు, ఏఎస్ఐ శ్రీనివాసులు, ఓం గాడు శివకుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్

**వీపనగండ్ల, నవంబర్ 29 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఎన్నో ఉద్యమాలలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కెసిఆర్ చేపట్టిన దీక్ష దివాస్ (ఆమరణ నిరాహార దీక్ష) కు కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, దీక్ష దివాస్ వలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణం సైతం వదులుకోవడానికి సిద్ధపడిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ లో పది సంవత్సరాలు బంగారు తెలంగాణగా పరిపాలించిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు, మైనార్టీ బందు లాంటి సంక్షేమ పథకాలు నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు పెంచి వారి కళ్ళల్లో ఆనందం చూసిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.



# సింహ గర్జనతో మాలల ఐక్యత చాటాలి

## మాల మహానాడు గ్రామ అధ్యక్షుడు బిజ్జ బాబురావు

**వీపనగండ్ల, నవంబర్ 29 (జనంసాక్షి)**

డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు మాలలు ప్రతి ఇంటి నుండి కదిలి రావాలని మాలల ఐక్యతను చాటాలని తెలిపారు. సింహ గర్జన సభ గోడ పత్రికను ఆవిష్కరిస్తూ..మాలల సింహ గర్జన సభలో పాల్గొనాలని, మాలలకు రావలసిన హక్కుల కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాపనపల్లి శశి కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ నరేష్, కోశాధికారి బండారి రంగస్వామి, కమిటీ కోఆర్డినేటర్ బిజ్జ విజయ్ కుమార్, పెద్ద బాలస్వామి, రాజు, నాగరాజు, వెంకటేష్, బాలకృష్ణ, చెన్నయ్య, గిరిబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభను విజయవంతం చేయండి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు

**బిజినేపల్లి నవంబర్ 29 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన. ప్రజా విజయోత్సవాలలో భాగంగా నేడు నిర్వహించ బోయే మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రైతులు ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఖిల్లాలో దీక్ష దివస్

## కేసిఆర్ లేకపోతే తెలంగాణ లేదు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య

**ఖిల్లా ఘనపురం నవంబర్ 29 (జనంసాక్షి)**



ఖిల్లా ఘనపురం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ఇల్లు దాటినా సందర్భంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో కేసిఆర్ దీక్ష దివస్‌ను గుర్తు చేస్తూ రాష్ట్ర సాధనకై చేసిన పోరాటం అమరుల త్యాగాలు కేసిఆర్ చావు అంచుల దాక వెళ్లి సాధించిన తెలంగాణ అని బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య చిత్రపటానికి క్షిరబి షేకం కార్యక్రమంలో అన్నారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ సాధించడం కోసం 2009 నవంబర్ 29న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష దీక్ష దివాస్ అనే పేరుతో ప్రారంభించి 11 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సాధించిన సందర్భంగా నేటికీ 15 సంవత్సరాలు పూర్తి ఆయనదని తెలంగాణ దీక్ష దివాస్ రాష్ట్ర ఏర్పాటుకు ఒక మలాపుగా చెప్పవచ్చు కేసిఆర్ దీక్ష వాళ్ళే కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాను ప్రకటించింది అని అన్నారు రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రత్యేక తెలంగాణాలో ఎన్నో సాహసోపేత నిర్ణయాలు కేసిఆర్ తీసుకున్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలో రైతులకు ప్రథమ బాధ్యతలు ఇచ్చి రైతు బందు లాంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టారు. రైతు భీమా ఏ రైతు ఏ కారణం చేత నైన చనిపోతే ఐదు లక్షల భీమా ఎల్ఐసి ద్వారా అప్పటి కేసిఆర్ ప్రభుత్వం భీమా పైసలు భూమి ఉన్న ప్రతి రైతు పాస్ బుక్‌పై కట్టారని గుర్తు చేశారు. చెరువుల పునరిద్ధకరణ మిషన్ కాకతీయ ,మిషన్ భగీరథ ఇంటి ఇంటికి మంచి నీళ్లు ఈ లాంటి ఎన్నో ప్రజలకు అవసరమైయ్యే కార్యక్రమాలు పథకాలను కేసిఆర్ తెచ్చారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్‌లు కృష్ణయ్య గౌడ్, తిరుమలేష్, బాలస్వామి, మాజీ ఎంపీటీసీలు నాగయ్య ,చుక్కన్న నల్ల మద్ది రవీందర్ రెడ్డి, చిన్న ఆంజనేయులు గౌడ్, చెన్నారెడ్డి ,కాశీనాథ్ దవఖాన సత్యనారాయణ, బుచ్చిబాబు గౌడ్, పోలిశెట్టి ప్రతాప్, దోరేటి మహేష్, రాఘవేందర్ రెడ్డి, సింగోటం ,గోనెల రామచందర్, పెద్ద మల్లారెడ్డి, పెద్ద ఆంజనేయులు గౌడ్, బాధగాని చెన్నయ్య, కుర్మయ్య, చిన్న చెన్నయ్య, కొరిగల శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్

**ఉర్కొండ నవంబర్ 29 ( జనం సాక్షి)**



ఉర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామానికి చెందిన సాటు చిన్న భీమయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్ వారి మృతదేహానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతపం తెలిపి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊర్కొండ పెట ఎంపీటీసి ఈశ్వరమ్మ ముత్యాలు, బిఊర్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి అక్బర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోల్గం యాదయ్య గౌడ్,అంచోజు రాజేష్ చారి,సాటు పర్వతాలు, సాటు శ్రీశైలం, సాటు పెద్ద వెంకటయ్య, బక్కయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలపై తెలంగాణ కళాకారుల ప్రదర్శన

**కృష్ణ, నవంబర్ 29 (జనం సాక్షి)**

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శుక్రవారం ఉదయం కృష్ణ మండలంలోని హిందూపూర్, కృష్ణ, గురజాల, గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు జానపదాలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో మహాలక్ష్మి గృహ జ్యోతి, గృహలక్ష్మి చేయూత మరియు తదితర పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కళాకారులు పాటలు పాడుతూ ఉచిత బస్సు, రుణమాఫీ, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్లు, ఉచిత కరెంటు, ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఎంపీడీవో కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ, జ్యోతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

- ◆ రుణమాఫీ పట్ల హర్షం
- ◆ మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి

**పెబ్బేరు నవంబర్ 29 (జనం సాక్షి)**



రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల రైతులను పట్టించుకోలేదని, రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ప్రభుత్వం తరపున హర్షం తెలిపారు. మొదట లక్ష రుణమాఫీ,తుది దశలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని, సాంకేతిక కారణాలతో ఇంకా మిగిలిపోయిన రైతులకు పూర్తిస్థాయిలో వర్తిస్తుందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తలపెట్టిన రైతు సమ్మేళన సభలో భారీ స్థాయిలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని, ఇతర పార్టీల వారు విమర్శలు చేయడం హాస్యస్పదమన్నారు. ఉమ్మడి శ్రీరంగాపూర్ పెబ్బేరు మండలాలకు చెందిన చాలామంది రైతులకు రుణమాఫీ ద్వారా లబ్ధి చేకూరిందని ఈ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి ఆవుల కురుమూర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతే రాములు నరసింహనాయుడు రాముడు, గంధం రాజుశేఖర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, న్యాయవాది గోవింద్ నాయుడు, జక్కుల వెంకటయ్య గౌని యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణ పేట జిల్లా దామరగిద్ధ మండల, కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సింలు ఇటీవల హైదరాబాద్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కింద పడి మరణించాడు. వారి కుటుంబం పేదరికంలో ఉండడంతో తన వంతుగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. భవిష్యత్తులో పిల్లల చదువులకు, పోషణకు సహాయం చేయడానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర హన్మంతు, సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, మండల నాయకులు మహేష్,అజయ్, వెంకటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కల్పించిన ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్




**కృష్ణ, నవంబర్ 29 (జనం సాక్షి)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ మండలం గుడెబల్లూరులో శుక్రవారం మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ తెలిపారు. సిస్టమేటిక్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోలర్స్ పార్టిసిపేషన్ (స్విప్) ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు ఎన్నికల, నిర్వహణ, బాధ్యతల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులు ఓటర్లుగా నమోదు చేయించుకోనెల తమ ఇండ్లలో ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేయించడమే కాక రాబోయే ఎన్నికల్లో ఓటు వేసేలా విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాలలో జనరల్ ఎలక్షన్స్ మాదిరి విద్యార్థులకు మాదిరి ఓటింగ్ చేయించడం జరిగింది. పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని ఓటర్ల చైతన్యాన్ని నింపారు. పాఠశాలలో ఓటింగ్‌పై రంగవల్లికలు, డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలీల్ సందర్శించి ఎన్నికల నిర్వహణ విద్యార్థులు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తిరుమల రావు, చంద్రశేఖర్, రాజన్న, శ్రీనివాసులు, రవి, ఆనంద, నర్మద, భాగ్యమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# దీక్ష, దివాస్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**కృష్ణ, నవంబర్ 28 (జనం సాక్షి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే దీక్ష దివాస్ కృష్ణ మండల బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ కోసం కెసిఆర్ ఎన్నో త్యాగాలు చేశారు. అనాడు కెసిఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేది కాదని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామంటే ఆ ఘనత కెసిఆర్‌కి దక్కుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో గురుజాల్ శివరాజ్ పాటిల్, గుడేబల్లూర్ మాజీ సర్పంచ్ అమ్రేష్, చేగుంట మాజీ సర్పంచ్ శివప్ప, గుడేబల్లూరు గ్రామ అధ్యక్షుడు వాకిటి సంతోష్, గ్రామ రైతు కోఆర్డినేటర్ వెంకటేష్ సురేష్, చెన్నయ్య గౌడ్, కృష్ణ రెడ్డి, నర్సిరెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పదవి విరమణ మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో పద్మయ్య**



**కోహెడ నవంబర్ 29 (జనంసాక్షి):**
మండలంలోని శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిమ్మ కంటి వెంకటేశ్వర్లు శుక్రవారం పదవి విరమణ కార్యక్రమం జరిగింది. గత 22 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, గత ఆరు సంవత్సరాల నుండి శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సన్మాన గ్రహీత నిమ్మకంటి వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ ఉపాధ్యాయ వృత్తి నాకు ఎంతగానో సంతృప్తినిచ్చింది, నాకు సహాయ సహకారాలు అందించిన తోటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లకు, ఉపాధ్యాయ సంఘాలకు, మండల విద్యాధికారులకు, ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బందికి, సిఆర్పి లకు, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తోటి ఉపాధ్యాయులు తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మండల విద్యాధికారి రాళ్లబండి పద్మయ్య మాట్లాడుతూ నిమ్మకంటి వెంకటేశ్వర్లు ఉపాధ్యా య వృత్తిని అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థుల పట్ల స్నేహభావంగా ఉంటూ, విద్యార్థులను ఎంతోమందిని ఉద్యోగస్తులుగా, ప్రయోజకులుగా తయారు చేయడం జరిగిందన్నారు. ఇతడు గత 22 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, గత ఆరు సంవత్సరాల నుండి శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పని చేస్తున్నాడు. పదవి విరమణ పొందిన సన్మాన గ్రహీత నిమ్మకంటి వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నాకు ఎంతగానో సంతృప్తినిచ్చింది, నాకు సహాయ సహకారాలు అందించిన తోటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, మండల విద్యాధికారులకు, ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బందికి, సిఆర్పిలకు, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు తమతో ఉన్న అనుబంధాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాలు మహేంద్ర, ఏపిపిసి చైర్మన్ విమల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**టేక్మాల్ నవంబర్ 29 (జనంసాక్షి)**
టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు మండలంలోని 73 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కిషోర్ కుమార్, ఆర్ఎస్ శ్రీకాంత్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్లు రాజేశ్వర్ గౌడ్, సంగమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సంగమేశ్వర్ గౌడ్, మజర్, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివాస్

**చేర్యాల నవంబర్ 29 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దీక్ష చేసి 15సంవత్సరాలు గడిచిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు దీక్షా దివాస్‌ను పురస్కరించుకుని శుక్రవారం చేర్యాల పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల నుండి దీక్ష-దివాస్ వెళ్లేముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి సిద్దిపేట జిల్లాకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంగోల్ చంటి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, టౌన్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, టౌన్ మండల అధ్యక్షురాలు తాడెం రంజిత, మీస పార్వతి, నాయకులు బిరెడ్డి ఇన్నారెడ్డి, తాడెం కృష్ణమూర్తి, రామగల్ల బాబు, పచ్చిమడ్ల మానస, బంగారుగల్ల కిరణ్, ఆవుశర్ల కిష్టయ్య, బుడిగె శ్రీను గౌడ్, పచ్చిమడ్ల బాచి, అవుషర్ల కిషోర్, రూరల్ నుంచి మండల మండల అధ్యక్షుడు ఆనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్, బీఆర్ఎస్వి విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కోతి దాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన విజయవంతం చేయండి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 29 (జనం సాక్షి )**
డిసెంబర్ 1న సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఉపాధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 1న నిర్వహించే మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని వాడు కోరారు. హలో మాల చలో హైదరాబాద్ అనే నినాదంతో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి మాల కుటుంబ సమేతంగా తర రావాలన్నారు. మాలల ఆత్మగౌరవాన్ని ఈ సమాజానికి చాటి చెప్పాలని, సమసమాజ నిర్మాణానికి ముందుండి పనిచేస్తున్న మాలలు కించపరిచే వారికి ఈ సింహగర్జన సభతో కనువిప్పు కలిగించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, జిల్లా నాయకులు మన్నె సాగర్, సత్యానందం, ప్రభుదాస్, దుర్గాప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన చండీ విద్యార్థుల ప్రతిభ అద్భుతం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**

**శివ్వంపేట నవంబర్ 29 (జనంసాక్షి):**
వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ అద్భుతంగా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. శివంపేట మండలం చండి ఉన్నత పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో మండల స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాణించడంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 29,30 తేదీలలో మెదక్ జిల్లా కేంద్రంలో వెస్లీ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి సందర్శించి, విద్యార్థుల యొక్క వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా శివంపేట మండలం చండి ఉన్నత పాఠశాల 9 వతరగతి విద్యార్థులు అమృత, శ్రీవాణిలు ఈ



వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని తక్కువ ఖర్చుతో వినికిడి సామర్థ్యాన్ని పరీక్ష చేసే పరికరాన్ని గైడ్ టీచర్ దయానంద్ రెడ్డి సూచనలతో తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు రూపొందించిన ఈ ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రామారావు, అరుణ, రోజ్ మేరీ, సంతోష్ కుమార్, గౌరీ శంకర శర్మ, షాబుద్దిన్ పాఠశాల ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం కోసం వినతి

**టీజీఐఐసి చైర్మన్ నిర్మల రెడ్డికి పద్మశాలి సంఘం వినతి**

**సదాశివపేట నవంబర్ 29(జనం సాక్షి).**
సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు శుక్రవారం నాడు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పట్టణంలోని శివశక్తి లాడ్జి ప్రక్కన దుర్గమ్మ మందిరానికి వెళ్లే కందకం రోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని విన్నవించగా నిర్మల జగ్గారెడ్డి సానుకూలంగా స్పందించి అయినంత త్వరలో జరిగేటట్లు చూస్తారని మాట ఇచ్చారనీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్ (పప్పి), గున్నాల సంజీవ్, బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండుగ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు, రైతులు

**సదాశివపేట నవంబర్ 29(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో మహబూబ్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రైతు పండుగ కార్యక్రమానికి సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాల రైతులు, పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో నిర్వహించే రైతు మేళ, ఎగ్జిబిషన్ లకు మండలంలోని గ్రామాల నుండి రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## మానసిక వేదనతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**శివ్వంపేట నవంబర్ 29 (జనంసాక్షి)**
మానసిక వేదనతో ఓ ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రమైన శివ్వంపేట లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన చుక్క కృష్ణ రెండవ కుమారుడు స్వామి ప్రదీప్ ( 18) తూప్రాన్ లోని ప్రవేట్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడు మూడు సంవత్సరాల క్రితం సైకిల్ పైనుండి పడడంతో అతని మెదడులో రక్తం గడ్డ కట్టింది. దీంతో అప్పుడప్పుడు ఆ విద్యార్థి డిప్రెషన్ కు లోన్ అవుతాడు. ఇటీవల కాలంలో స్వామి ప్రదీప్ కళాశాల కూడా సరిగ్గా వెళ్లడం లేదన్నారు. అతని మానసిక పరిస్థితి మరింత విషమించడంతో శు క్రవారం ఉదయం 6 గంటల సమయంలో చుక్క కృష్ణ భార్య వనిత బాత్రూం డోర్ తీసి చూసే సరికి స్వామి ప్రదీప్ బాత్రూం రేకుల పైపులకు ఉరి వేసుకొని కన్పించాడు. దీంతో ఆమె భయంతో అరుపులు పెట్టింది. ఇది విన్న చుట్టుపక్కల వారు అక్కడికి వెళ్లి చూశారు. అయితే ప్రాణాలతో ఉన్నాడనుకొని బస్తీవాసులు చున్నీని విప్పి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడన్నారు. మృతుడి తండ్రి చుక్క కృష్ణ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

## శిథిలావస్థలో పశు వైద్యశాల

మక్తల్ నవంబర్ 29 (జనంసాక్షి)

ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో పశువైద్యశాల పూర్తిగా పడిపోయి శిథిలావస్థలో ఉందని తక్షణమే నూతన పశు వైద్యశాలను నిర్మించి రైతుల ఇక్కట్లను తీర్చాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. బిజ్వార్ పశువైద్యశాల పరిధిలో గల బిజ్వార్ గ్రామం తో పాటు కొత్తపల్లి, అవసలోని పల్లి, పెద్దజట్రం గ్రామాల పశువులకు ఏమైనా వ్యాధులు సంక్రమిస్తే చికిత్స చేయడానికి సరైన సౌకర్యం లేక పశు పోషణ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశువులకు ఏమైనా జబ్బులు సంక్రమిస్తే పూర్తిగా శిథిలమైన భవనం ఆవరణలోనే ముళ్ళ పొదలు, రాళ్ల మధ్య చికిత్సలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి మెరుగైన చికిత్సలు అందించేందుకు సౌకర్యాలు కల్పించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.





## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పార్కింగ్ స్థలాల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న (శనివారం) రైతు దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న "రైతు పండుగ" కార్యక్రమానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని సభా ప్రాంగణంలో పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ డీ. జానకి గురువారం పర్యవేక్షించారు. సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లింపులు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సభకు విచ్చేయు రైతులు, ప్రజలు, వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ జోన్‌లను ఏర్పాటు చేశామన్నారు.



## నేడు మహబూబ్ నగర్‌లో ఆధ్యాత్మికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు ప్రవచనం

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కార్తీక మహోత్సవం సందర్భంగా విశ్వ హిందూపరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో ఆధ్యాత్మికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహ రావు గారిచే ఈనెల 30వ తేదీ (శనివారం) సాయంత్రం 4:30 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ (భగీరథ కమాన్ ఎదురుగా) వైదిక ధర్మం ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ పాలమూరు శాఖ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వీక్షించేందుకు ఎలాంటి పాసులు లేవని, రుసుము లేదని, ప్రవేశం ఉచితమని తెలిపారు. అందరూ గరికపాటి వారి ప్రవచనాన్ని విని తరించాలని కోరారు.

# రైతు సంబరాలు జరిపే హక్కు కాంగ్రెస్‌కు లేదు

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్

కృష్ణ (జనం సాక్షి):

రైతు సమస్యలు పరిష్కరించకుండా హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఉత్సవాలు జరుపుకునే అర్హత లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్ అన్నారు. శుక్రవారం కృష్ణ మండలంలోని కున్సీ గ్రామ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన రైతు సంబరాలు అని హడావిడి చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్నికల ప్రచారం లో రైతులకు



రెండు లక్షల రుణమాఫీత డిసెంబర్ 9 న అధికారం లోకి వస్తాం అదే రోజు మాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా 50 శాతం కూడా రైతుల బ్యాంక్ అప్పులు మాఫీ చేయలేదన్నారు. రైతులకు ఇస్తున్న పెట్టుబడి సాయం రైతు బంధు ఇవ్వలేదని. వరికి బోనస్ 500 రూపాయలు అని చెప్పి ఇప్పుడేమో సన్నాలకు మాత్రమే అనడం, రైతులను మోసం చేయడమేనని అన్నారు. అంతే కాదు రాష్ట్రము లోని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక పోగ ఈ ప్రభుత్వం మేక పోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడ తామని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జి శ్రీనివాసులు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, నారాయణ భట్ పాల్గొన్నారు.

# నేడే చలో మహబూబ్ నగర్

### రైతుల పండుగ సంబరాలు

శ్రీరంగాపూర్ (జనం సాక్షి)



శ్రీరంగాపూర్ మండల రైతులుమరియు మహిళా రైతులకు, మహిళా సంఘాల వారికితెలియజేయునది ఏమనగా రేపు శనివారంఅనగా 30 /11 /24 రోజు మ" 3 గంటలకుమహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగే రైతు పండుగ సంబరాల కార్యక్రమానికి వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నుండి రైతులు, మహిళలు మరియు యువకులు ఉమ్మడి పాలమూరు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి రైతు పండుగ సంబరాలు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు.



## తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత శాస్త్ర పోటీ పరీక్ష

వీపనగండ్ల నవంబర్ 29 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణితం ఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత శాస్త్ర విభాగంలో పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొన్నారు. వీపనగండ్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో మనోజ్ ప్రథమ స్థానం,అశోక్ ద్వితీయ స్థానం, కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అభినవ్ తృతీయ స్థానం సాధించారు. తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవర్ధనగిరి విద్యార్థి చరణ్, బొల్లారం పాఠశాల విద్యార్థి నందిని ప్రథమ స్థానం, కల్వరాల ఉన్నత పాఠశాలకు విద్యార్థి వెంకటేష్ తృతీయ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులకు మండల విద్యాధికారి నరసింహులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, తెలంగాణ గణితం ఫోరం తరపున ఆనంద్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, బక్కన్న, శ్రీనివాసులు, జ్యోతి తదితరులు అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### బిసి సంక్షేమ భవనం ముట్టడించిన శంకరోల్ల రవికుమార్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

గురుకుల హాస్టళ్ల,ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను నిరసిస్తూ బిజెపి ఓబీసీ మో ర్చా రాష్ట్ర కార్యదర్శి శంకరోల్ల రవి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మాసబ్ ట్యాంక్ బిసి సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడించారు. నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. ముట్టడి కి వచ్చిన వారిని వచ్చినట్టు పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల తీరును రవికుమార్ తీవ్రంగా ఖండించారు.ఇప్పటివరకు గురుకుల హాస్టల్‌లో 45 మంది విద్యార్థులు చనిపోయారని శంకరోల రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అందులో ఐదుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి చనిపోయారన్నారు. ఎనిమిది వందల మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రి పాలయ్యా రన్నారు.సీఎం స్పందించిన తెల్లారే మళ్లీ గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మాగనూర్ పాఠశాలను సందర్శించిన నూతన డిఇఓ

మాగనూర్ నవంబర్ 29(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా నూతన విద్యాధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన గోవిందరాజులు తొలిసారిగా శు క్రవారం మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా మిడ్డే మీల్స్ ఇంచార్జ్ యాదయ్య, ఆర్ఐ శ్రీశైలం పర్యవేక్షణలో మధ్యాహ్న భోజనం వండించడం జరిగింది. మధ్యాహ్న భోజన సమ యంలో డిఇఓ పాఠశాలకు వచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల కలిసి భోజనం చేశారు, ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు, డిఇఓ వెంట ఎంఈఓ అనిల్ గౌడ్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర చారి ,పీడి రాకేష్ శర్మ తదితరులు ఉన్నారు

# హత్య కేసులో నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా

**మక్తల్ నవంబర్ 29 (జనంసాక్షి)**

హత్యా నేరం ఋజువై నందున నేరస్తులు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారగార జైలు శిక్షతో పాటు12,000/- రూ. చొప్పున జరిమానా విధించిన నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంబండ కెనాల్ లిఫ్ట్ దగ్గర ఒక శవం కాలుతున్నదని ఫిర్యాదు దారుడు 2021 మార్చి 29 వ తేదీన ఉదయం కావాలి రాము అనే వ్యక్తి చెప్పగా గుర్తు తెలియని మృతదేహంగా అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శివకుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. మృతదేహం దగ్గరికి వెళ్లి చూడగా శవం పూర్తిగా ఖాళీ గుర్తుపట్ట లేకుండా ఉందని శవం చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించగా ఎవరో ఒక ఆడ మనిషిని చంపి 2021 మార్చి 28వ తేదీ రాత్రి కాల్చి ఉంటారని శవం చుట్టుపక్కల వెతకగా ఒక తాళం చేయి దొరకాగా దాని ఆధారంగా చేసుకుని మక్తల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామంలో ఎవరైనా మహిళ కనిపించకుండా పోయిందన్న



కోణంలో దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. చిట్యాల గ్రామంలో ముడుమల్ లింగమ్మ లేట్ హనుమంతు వయస్సు 43 సం. లు అనే మహిళ ఇల్లు తాళం ఉంది అని రెండు రోజుల నుండి ఇంటికి రాలేదని చుట్టుపక్కల ఇంటి వాళ్ళు తెలుపగా ఆ తాళం చెవితో ఇల్లు తాళం తీయగా ఓపెన్ అయిందని అన్నారు. మృతురాలు మరియు ఏ1 ఏలె విష్ణు వెంకట్ రాములు వయస్సు 40 సం.లు మక్తల్ టౌన్, ఏ2 కర్రేనోల అంజమ్మ% లేట్ లక్ష్మన్న వయస్సు 49 సం.లు పంచదేవపహాడ్ ముగ్గురు మక్తల్ సంతలో పాతపరిచయంతో కలుసుకొనగా మృతురాలి ఒంటి పై ఉన్న బంగారు వెండి వస్తువులను ఎలాగైనా తీసుకోవాలనే దురుద్దేశం 2021 మార్చి 28వ తేదీ సాయంత్రం కళ్ళు దుకాణం దగ్గర కళ్ళు, మద్యం తీసుకొని సంగంబండ రోడ్ కెనాల్ లిఫ్ట్ దగ్గర మద్యం సేవించినట్లు తెలిపారు. మృతురాలు మత్తులో ఉండగా 1, 2 ఇద్దరు కలిసి ఆమె తలపై బండరాయితో మోది చంపి ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చెవి కమ్మలు, పుస్తెల గుండ్లు, కాల కడియాలు, పట్టీలు తీసుకొని మృతదేహాన్ని అక్కడే కాల్చివేయడం జరిగిందని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ సిఐ లు శివ కుమార్, శంకర్ లు ఇన్వెస్టిగేషన్ చేయగా అప్పటి సీఐ సీతయ్య కోర్టులో ఛార్జ్ షీట్ వేయడం జరిగిందన్నారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కోర్టు లైజానింగ్ అధికారి ఏయస్ ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు భీమ్ రాజ్, కబీర్లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తులు ఇద్దరి పై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్ విడుదల

**మల్దకల్ నవంబర్ 29(జనంసాక్షి)**

ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 5 నుండి 17 వరకు జరుగుచున్నందున అట్టి బ్రహ్మోత్సవాల బ్రోచర్ గోడపత్రికను శుక్రవారం దేవాలయ ఆవరణలో విడుదల చేశారు. అంతకుముందు దేవాలయంలో పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల వీడియోను విడుదల చేశారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎస్ తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, సీతారాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్ యాకోబు, నరేందర్, పట్వారి అరవింద రావు, చంద్రశేఖర రావు, చంద్రశేఖర్ రెడ్డి, బాబురావు, నారాయణ, సవరన్న, వెంకటన్న, నాయకి మదు, పరశురాముడు, తిమ్మరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లను సన్మానించిన విస్లావత్ చందర్ నాయక్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఆంధ్ర పాలకుల కుట్రలను పసిగట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని తన ప్రాణాన్ని లెక్కచేయకుండా కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష పూనుకున్న నవంబర్ 29వ తేదీని దీక్ష దివాస్ గా రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్ నాగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ సభలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రులు చర్లకోల లక్ష్మారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్‌లను నవాబు పేట్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఆదేశానుసారం తన ఎమ్మెల్యే పదవికి త్యాగం చేసి రాజీనామా చేసిన మహానేత లక్ష్మారెడ్డి అని, గ్రూప్ వన్ ఉద్యోగంలో ఉన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్‌లు తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఇలాంటి ఉద్యమ నాయకుల నాయకత్వంలో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి ఇలాంటి నాయకుల నాయకత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.రఘుగౌడ్, ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్, లింబ్య నాయక్, తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలీం

**కృష్ణ, అక్టోబర్ 24 (జనం సాక్షి)**

మండలం ముడుమాల్ గ్రామ ప్రాథమిక పాఠశాలను మధ్యాహ్న భోజనాన్ని స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలిం పరిశీలించారు. మేను ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు.అనంతరం పాఠశాల రికార్డులు, విద్యార్థుల చదువులు, విధి నిర్వహణ పట్ల తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను పరీక్షించి వారి సామర్థ్యాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు వారిగా విద్యార్థులలో సామర్థ్యాల సాధనపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి శేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత రాంభూపాల్ రెడ్డి

**కల్వకుర్తి నవంబర్ 29(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి శుక్రవారం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. భవిష్యత్తులో పిల్లల భవిష్యత్తు కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రాల రాంభూపాల్ రెడ్డి వెంట బండెల రామచంద్రారెడ్డి, పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డీఈసీజీ కోర్సుకు డోర్ సెలెక్షన్స్

### ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునందిని

**వనపర్తి,నవంబర్29(జనంసాక్షి):**

డిప్లమా ఇన్ ఈసీజీ కోర్సులో మిగిలిపోయిన 20 సీట్లకు నేడు(శనివారం) డోర్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునందిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీట్లకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా కౌన్సిలింగు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. డీఈసీజీకి అప్లై చేసి, సీట్ (అడ్మిషన్) రాని స్టూడెంట్స్‌తో పాటు అప్లై చేయక పోయినా ఇంటర్ అర్హత కలిగిన అందరు హాజరు కాగలరని కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఉదయం 10 గంటలకు డి. డి మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సెలింగ్‌లో పాల్గొనాల ని, ఇంటర్‌లో బైపీసీ ఎంపీసీతో పాటుగా ఇతర సబ్జెక్టులు పాసైన వారికి



మెరిట్ ప్రాతిపదికన ఎంపిక ప్రక్రియ ఉంటుందని డాక్టర్ సునందిని తెలిపారు. మొదటి, రెండవ ఫేస్‌లో సీట్ వచ్చి ఏదేని కారణం చేత జాయిన్ కాలేక పోయిన స్టూడెంట్స్ కూడా కౌన్సిలింగ్ కు అటెండ్ కావచ్చని తెలిపారు.




## సఖి సేవలపై అవగాహన

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సఖి సేవలపై మహిళలకు శుక్రవారం డామరిగిద్ద మండలం క్యాతన్ పల్లిలో గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి ప్రతినిధులు కవిత, చంద్రకళ మాట్లాడుతూ మహిళలపై దాడులు హింసను ఆపాల్సిన అవసరం ఉందన్నారు లింగ వివక్ష లేని సమాజం కోసం అంతా పాటు పడాల న్నారు .ప్రతి ఒక్కరికి చట్టబద్ధ న్యాయం, హక్కులు, బాలిక విద్య మహిళా హక్కులు వంటివి అందాలన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రూప మరియు టీచర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



**మఖ్తల్ నవంబర్ 29 (జనంసాక్షి)**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని నారాయణపేట జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా బేగం తెలిపారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై మక్తల్ బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు జిల్లా బిసి అభివృద్ధి అధికారి ఖలీల్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నిబంధనలను ఓ చిత్రపటం ద్వారా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను పాటించాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండాగా పాటించినట్లయితే సాధ్యమైనంతవరకు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలపై పలు విషయాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రేణుక పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయాలని శవంతో కుటుంబ సభ్యులు ధర్నా



**మల్దకల్ నవంబర్29(జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన శాంతన్న (68)శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం శాంతన్న తన వ్యవసాయ పొలం దగ్గర పడి ఉండడంతో చికిత్స నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు. శవంతో స్వగ్రామం బిజ్వారం గ్రామానికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో అమరవాయి బస్టాండ్ వద్ద కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించగా తమకు న్యాయం చేయాలని పార్థివ దేహం వాహనానికి అడ్డంగా పండుకొని నిరసన తెలియజేశారు. మృతి చెందిన శాంతన్న కుమారుడు గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో తన కోడలు మధ్య తగాదాలు ఏర్పడాయి.తనకు ఉద్యోగం రాకుండగా అడ్డుకుంటున్నారని కోడలు లక్ష్మీదేవి ఆరోపించింది. దీంతో గత పది సంవత్సరాలు నుండి ఇద్దరు మధ్య వివాదం చోటుచేసుకుంది. తమ తండ్రిని వదిన లక్ష్మీదేవి చంపిందని మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మల్దకల్ ఎస్సై నందీకర్ తో పాటు మరి కొంతమంది పోలీసులు వచ్చికుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మృతి చెందిన శాంతన్న భార్య వెంకటమ్మ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటా

## మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి నవంబర్ 29 (జనంసాక్షి)**

మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన పరశురాం యాదవ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పరశురాం బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యం బారిన పడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శుక్రవారం జగత్ పల్లి లోని వారి నివాసానికి వెళ్లి పరశురాం సతీమణి మాధవి, కుమారుడు నందగోపాల్ యాదవ్, కుమార్తె పూజిత లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుమార్తె పూజిత ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భవిష్యత్తులోనూ సాయం



చేస్తానని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ అనంత మద్దిలేటి, నాయకులు సుఖేందర్ రెడ్డి, కృపానంద్ గౌడ్, దత్తాత్రేయ రెడ్డి, చంద్రయ్య కృష్ణయ్య వెంకటేష్ కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగా సంబరలను విజయవంతం చేయండి

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్

**ఖిల్లా ఘనపురం నవంబర్ 29 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనపురం శనివారం మహబూబ్ నగర్‌లో జరిగే రైతు పండుగా సంబరాలను విజయవంతం చెయ్యాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యాడిది గడుస్తున్న శుభ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషత్మకంగా నిర్వహిస్తున్న రైతు సంబరాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు సంబరాలకు మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ,నాయకులు యువకులు మహిళలు, అందరు అధిక



సంఖ్యలో పాల్గొనాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుండి ఆదరణ అభిమానం వస్తుంది అని అన్నారు. రైతు పండుగా సంబరాలను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరు పాటు పడి పని చెయ్యాలని రవి నాయక్ అన్నారు.

# మరణించిన కుటుంబానికి అండ మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ నవంబర్ 29 (జనంసాక్షి)**

శ్రీరంగపురం గ్రామంలో గంగపుత్ర కాలనీకి చెందిన బోలెమోని రాములు తెల్లవారు జామున మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని వనపర్తి శాసన సభ్యుల తూడిమేగా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు సయ్యద్ వహిద్దిన్ మరణించిన కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని బాధితుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి డిసిసిబి అధ్యక్షులు మాజీ జడ్పిటిసి రాజేందర్ ప్రసాద్ యాదవ్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి కుమ్మరి గోవిందు, శ్రీరంగాపూర్ టౌన్ ఎస్సీ సేల్ టైలర్ అంజి, నాయకులు పాల్గొన్నారు.

# కంసాన్ పల్లి గ్రామ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేట 9వ వార్డు కౌన్సిలర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద కంసాన్ పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణపేట కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ యు మహేష్ పాల్గొన్నారు. మహేష్ యువకులు గ్రామస్తులు డప్పులతో స్వాగతం పలికారు.నూతన బొడ్రాయికి మహేష్ పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ బొడ్రాయి కార్యక్రమానికి వచ్చిన కౌన్సిలర్ మహేష్‌కి గ్రామ యువకులు, పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ యువకులు పి.సాయికుమార్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్,భాస్కర్ గౌడ్, పెద్దలు కౌన్సిలర్ మహేష్‌ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రాజు, మల్లికార్జున, బాలప్ప, శేఖర్, పవన్ కళ్యాణ్, బసవరాజ్, వెంకట్, నాగరాజ్, భాను, పవన్, ఫషా, కే నరేష్ గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల వంటశాలను పరిశీలించిన తహసీల్దార్ వరలక్ష్మి

**వీపనగండ్ల, నవంబర్ 29 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల వంటశాల గదిని తహసీల్దార్ వరలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల గదిని పరిశుభ్రంగా ఉంచాలని, కూరగాయలను పరిశీలించి నాణ్యత ఉంటేనే కూరగాయలను తీసుకోవాలని, నాణ్యత లేకపోతే తిరిగి పంపించాలని చెప్పారు. వండిన భోజనాన్ని ముందుగా సిబ్బంది



పరిశీలించి ఆ తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కురుమూర్తి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పండుగ బహిరంగ సభను విజయవంతం చేయండి

## మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రజాపాలన ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రేపు శనివారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే రైతు పండుగ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం.శివకుమార్ రెడ్డి రైతులను,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఎండి సలీం అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 2లక్షల వరకు రైతురుణమాఫీ చేయడమే కాకుండా రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిని ఆశీర్వదించడానికి మన జిల్లా నుండి రైతులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ



సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ్ భట్టాడ్, మనోహర్ గౌడ్, గందే చంద్రకాంత్, సరాఫ్ నాగరాజు, కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, బండి. శివరాం రెడ్డి, భీంచందర్ గౌడ్, సతీష్ గౌడ్ రమేష్, మల్లేష్, మహిమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నీ మరకలు చెరగవు రేవంత్

ఎమ్మెల్సీకి నోటుకు ఓటు కేసులో అడ్డంగా బుక్కయ్యారని పేర్కొన్నారు. తాము ఎమ్మెల్యే పదవులను తృణప్రాయంగా వదిలి పెడితే పదవులను పట్టుకొని రేవంత్ రెడ్డి తో పాటు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులు వ్రేలాడారన్నారు. కేసీఆర్ ను తుడిపేస్తానన్న రేవంత్ రెడ్డి 2009లో నవంబర్29న అలుగునూరు చౌరస్తాలో ఆయన అరెస్టును, ఖమ్మం జైల్లో వేసిన సందర్భాన్ని, డిసెంబర్9న తెలంగాణ ప్రకటనను, జూన్ 2 2014లో తెలంగాణ ఏర్పాటు ను మరిపి వేస్తారా అని ఆయన ప్రశ్నించారు... తెలంగాణ సాధించడంతో పాటు ఉచిత కరెంటు, సాగునీటి సౌకర్యం, చెరువు, కుంటల ప్రక్షాళన, ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణలో 1.32 లక్షల్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి వ్యవసాయం ను పండుగ చేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు..కాంగ్రెస్ వొచ్చిన తర్వాత 6 గ్యారంటీ లు, 420 హామీలు వట్టిపోయాయన్నారు. నాడు ఎల్ఆర్ఎస్ వొద్దు అన్నారు, తాము వొచ్చిన తర్వాత ఫ్రీ అని ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేకంగా ఫార్మాసిటీ, మూసీ ప్రక్షాళన, హైడ్రా కార్యక్రమాలు బీ ఆర్ ఎస్ ఆందోళనలతో వెనక్కి తీసుకున్నారన్నారు..గతంలో తెలంగాణ లో ఆంధ్ర కుట్రలను చేధించడానికి కేసీఆర్ ఇతర పార్టీల వారిని చేర్చుకోవడం జరిగిందన్నారు..భవిష్యత్ బీ ఆర్ ఎస్ దేనని, ఉద్యమ కారులకు పెద్ద పీఠ వేస్తామని పేర్కొన్నారు.

**కారణ జన్ముడు కేసీఆర్**

తెలంగాణ కోసం జన్మించిన కేసీఆర్ రాదు అనుకున్న తెలంగాణ ను సాధించిన కారణజన్ముడని ఆయన కొనియాడారు. ఉద్యమ జ్ఞాపకాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. మాయ మాటలతో అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కంఠక ప్రభుత్వంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వంను గద్దె దించడానికి మరో తెలంగాణ ఉద్యమంకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు అండగా నిలుస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.. భవిష్యత్‌లో సీఎం కేసీఆర్ కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాబీ వంటేరు యాదవ రెడ్డి, .మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాదాకిషన్ శర్మ, శ్రీహరి, భూపతి రెడ్డి తదితరులు మాట్లాడారు.

# మెదక్‌లో ఘనంగా 'దీక్షా దివస్'

2009లో నవంబర్ 29న 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అన్న దృఢ సంకల్పంతో ఆమరణ నిరాహారదీక్షకు నాటి తెలంగాణ ఉద్యమ నేత, నేటి మాజీ సీఎం కేసీఆర్ పూనుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కెసిఆర్ వ్యక్తి కాదు.. శక్తి అని, ముట్టుకొని చూడు రేవంత్ రెడ్డి నీ సంగతి తెలుస్తుంది అన్నారు. నాడు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి.. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగానికి తెగించిన సందర్భాన్ని తెలంగాణ గడ్డ ఎన్నటికీ మర్చిపోలేదన్నారు.తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివాస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందని తెలిపారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి మల్లికార్జున గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్ అహ్మద్ ,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్,భీమరి కిషోర్, జయరాజు, జిల్లా పరిషత్ మాజ్ చైర్మన్ హేమలత, కొల్చారాం మండల నాయకులు లుల గౌరీశంకర్, మేఘమాల, మంజుల, శివ్వంపేటరమణ, చిన్న శంకరంపేట్మా గవుల పల్లి రాజ్, చింతల నర్సిములు, శివకుమార్, తూప్రాన్ సత్యనారాయణ, మాసాయిపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్యం వీడాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**

**అయిజ, నవంబర్ 29 (జనం సాక్షి)**

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం బాలుర జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలనుపరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఒకటవ, తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు మధ్యాహ్నం భోజనం పథకానికి నిధులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 9.10వ తరగతులకు నిధులు ఇచ్చే పరిస్థితిలో లేదు అన్నారు. దీనితోపాటు అయిజ బాలుర జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉన్న సరైన వంటశాల లేక ఆరు బయటనే కట్టెలతోన వంట చేస్తున్నారు. కనీసము



500 మంది విద్యార్థులు ఉన్న పర్యవేక్షణకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కూడా లేరు, మంచి నీటి సౌకర్యం లేదు, దీనితోపాటు ప్రభుత్వం ఒక గుడ్డుకు రూ.5 రూపాయలు ఇవ్వటం వలన బయట మార్కెట్లో రూ.7 రూపాయల ఉండటంతో దీనివలన విద్యార్థులకు సరైన పోషక ఆహారము అందించలేక పోతున్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన భోజన సౌకర్యం శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆరుబయట వంట చేయకుండా వంట రూములను ఏర్పాటు చేసి వంట చేసే ఏజెన్సీలకు సరైన సమయానికి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుని విద్యార్థుల సంక్షేమాన్ని కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కంపాటి భగత్ రెడ్డి, ప్రదీప్ స్వామి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్ కల్‌లో..తీవ్రమైన చలితో గజ గజ..!

### రాష్ట్రంలోనే..'అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు"..!

**న్యాల్ కల్, నవంబర్ 29, (జనం సాక్షి) :**

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలంలో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం ఉదయం 8 గంటల నుండి శుక్రవారం 8 గంటల వరకు ఉష్ణోగ్రతను పరిశీలించగా తెలంగాణ రాష్ట్రంలోని రెండవ అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు స్థానిక తహసిల్దార్ భూపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొమురం భీం జిల్లా, సిరిపురంలో 8.1ఉష్ణోగ్రత నమోదు కాగా, సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ లో 8.2 ఉష్ణోగ్రత



నమోదైంది. చలి తీవ్రతలో సిరిపురం మొదటి స్థానంలో ఉండగా.. న్యాల్ కల్ రెండవ స్థానంలో నిలిచింది. సాయంత్రం ఐదు గంటల నుండి ఉదయం దాదాపు 9 గంటల వరకు చల్లని గాలులతో చలి తీవ్రత అధికమవడంతో జనం గజగజ వణికి పోతున్నారు.



## స్మశానవాటికను కబ్జా చేస్తే ఖబర్దార్

బీరంగూడలోని పలు కాలనిలతో జనాభా విపరీతంగా పెరిగిపోయినందున స్మశాన వాటికకు స్థలం సరిపోక ఇబ్బందులు పడుతుంటే ఉన్న స్థలాన్ని కబ్జాచేయడానికి ప్రయత్నియతున్నారని వారు మండిపడ్డారు. తక్షణమే కబ్జకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఐదువేల గజాల స్థలాన్ని కబ్జా కోరల నుంచి కాపాడిన డైనమిక్ తహసిల్దార్ గీత కబ్జాకు పాల్పడుతున్న వారిని గుర్తించి గ్రామ ప్రజలకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని వారు తెలిపారు. ఇంతకుముందు 5000 గజాల స్థలాన్ని కాపాడినందుకు తహసిల్దార్ గీతను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, ఎడ్లరమేష్, చిన్నవీరేష్, మకాం మల్లేష్, గుట్టమీది పెంటయ్య, నక్కల కిష్టయ్య, బంటు ప్రవీణ్, బంటురమేశ్ , దండుజ్ఞానేశ్వర్, దండురాజు, ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీదాభిషేకం చేసిన రైతులు

**చిన్నశంకరంపేట నవంబర్ 29 (జనంసాక్షి)**

సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇస్తామని హామీ ప్రకారం రైతుల ఖాతాలో జమ కావడంతో చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో రైతులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో 64 మంది రైతులకు బోనస్ డబ్బులు ఖాతాలో జమైనట్లు కాంగ్రెస్ నాయకులు అంజా గౌడ్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడంతో దళితులు ఆనందం వ్యక్తం చేశారు.




## ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు

### డయల్ 100 కాల్స్‌పై వెంటనే స్పందించాలి

**చిలప్ చేడ్ నవంబర్29 (జనంసాక్షి):**

ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ సూచించారు. శుక్రవారం నాడు వార్షిక తనిఖీలో భాగంగా చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందుండి డయల్ 100 కాల్స్‌పై తక్షణమే స్పందించాలని సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితలకు న్యాయం చేయాలని అలాగే సిసి కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అన్ని గ్రామాల పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ శ్రీ.జాన్ రెడ్డి,చిలప్ చేడ్ ఎస్ఐ. శ్రీ.నర్సింలు పాల్గొన్నారు

# మెదక్ దీక్ష దివాస్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**శివ్వంపేట నవంబర్ 29 (జనంసాక్షి):**
ఇదే ఉద్యమ స్ఫూర్తితో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ లు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ నేత కెసిఆర్ దీక్ష దివాస్ ను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివంపేట నుంచి మెదక్‌లో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు మండల పార్టీ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో



నానాటికి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతున్న, రేవంత్ రెడ్డి చెప్పేది ఒకటి మంత్రులు చేసేది మరొకటి, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రాధాన్యతల క్రమం ఏమిటి అని వారు ప్రశ్నించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మండల రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ ములుగు నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, నాయకులు జగన్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఆకుల శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, వడ్ల పాపయ్య చారి, వీరస్వామి, కన్నారం దుర్గేష్, చింతస్వామి, కుక్కల ముత్యాలు, నరేందర్, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, సిల్వేరి వీరేషలు పెద్ద సంఖ్యల్లో తరలి వెళ్లారు.



## విద్యార్థులు శ్రద్ధగా చదవాలి

### మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్

**కోహీర్ నవంబర్ 29 (జనం సాక్షి):**
విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతులుగా తీర్చి దిద్దబడాలని మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం కోహీర్ స్థానిక ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు టై, బెల్టు, బ్యాచులు అందచేశారు. కష్టపడి చదివి ఉన్నతులుగా తీర్చి దిద్దబడి సమాజానికి, దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చి దిద్దబడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ నాథ్, ఉపాధ్యాయులు ఆసియా ఆజ్మీ, సాయితేజ, సరిత, ఉమేర బేగం, రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నేతల ముందస్తు అరెస్ట్

**మొగుడంపల్లి,నవంబర్ 29 (జనం సాక్షి)**
మహబూబ్ నగర్‌లో గత మూడు రోజులు పాటు జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ బహిరంగ సభకు బిజెపి నేతలు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయకుండా రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు.అక్రమ అరెస్టులు చేసి ప్రశ్నించే వారిని గొంతు నోకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బిజెపి ముఖ్య నేతలు బిజెపి మండల అధ్యక్షులు సాతోలి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గోవింద్ సురేష్, జనరల్ సెక్రెటరీ బర్ల పాండు, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ నిల్వాలం జగన్, బిజెపి కార్యకర్తలను మొగుడంపల్లి మండల పరిధిలోని చిరగ్పల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.



## బైక్ ర్యాలీతో దీక్ష దివాస్ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట:నవంబర్ 29 (జనం సాక్షి)
దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లూరి రాజు ఆధ్వర్యంలో చిన్నశంకరంపేటలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులు అర్పించి మెదక్ లో తలపెట్టిన దీక్ష కార్యక్రమానికి బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ బైకు ర్యాలీకి మెదక్ టిఆర్ఎస్ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి వీరిని కలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ, కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు.

## సిమెంటు రోడ్లలో నాణ్యత పాటించాలి

**తూప్రాన్ నవంబర్ 29 (జనం సాక్షి)**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలో సిమెంట్ రోడ్లు వేయడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రూపున మున్సిపల్ చైర్మన్ మా మీద జ్యోతి కృష్ణ కాంట్రాక్టర్కు సూచించారు. అనంతరం కల్లు దుకాణం ముందు సిమెంట్ స్లాబ్‌ను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తూప్రాన్ పట్టణ ప్రజల సేవ, ఆరోగ్యమే ప్రథమ విధిగా భావిస్తూ 16వ వార్డు,1వ కల్లు కాంపౌండ్ దగ్గర డ్రైనేజీ సరిగ్గా లేక అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నదున ప్రజల సౌకర్యార్థం కొత్త మోరిని పనులను మరియు 15వ వార్డ్ యందు ప్రజల కోరిక మేరకు మోరి పై పైకప్పును పనులను ,16 వ వార్డు యందు కొత్త సిసి రోడ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి



గణేష్ రెడ్డి. కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్ పనులను పరిశీలించి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన అల్లాదుర్గం సిఐ

**టేక్మాల్ నవంబర్ 29 (జనంసాక్షి)**
ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు టేక్మాల్ కస్తూర్భా పాఠశాలను అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి టేక్మాల్ ఎస్సై రాజేష్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. కుళ్లిపోయిన కూరగాయలు మరియు కాలం చెల్లిన ఆహార పదార్థాలను పిల్లలకి ఆహారంగా ఇవ్వరాదని సూచించారు. పాఠశాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులకు ఇబ్బంది కలకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ బాలమణికి సూచించారు.



## రాహుల్ గాంధీని కలిసిన జహీరాబాద్ ఎంపీ

**నాగిల్గిద్ద నవంబర్ 29( జనం సాక్షి)**
ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ, మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు, రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోసించినందున పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్‌ల ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ రాహుల్ గాంధీని కలిశారు.



## ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

**బెజ్జంకి,నవంబర్ 29,(జనంసాక్షి):**
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ లో ని ఇథానాలు ఫ్యాక్టరీని రద్దు చేసిన విధంగా బెజ్జంకి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇథానాల్ ఫ్యాక్టరీని కూడా రద్దు చేయాలని శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారావు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. నిర్మల్ జిల్లా ఇథానాల్ ఫ్యాక్టరీ రద్దు చేశారు,లగచర్లలో కూడా ఫార్మా కంపెనీకి సేకరిస్తున్న భూమి విషయంలో కూడా ప్రభుత్వం వెనక్కి తగ్గింది అనిఅన్నారు. నాలుగు గ్రామాల మధ్యలో వ్యవసాయం చేసుకునే భూముల్లో ఇలాంటి హానికర పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏంటని, ఈ పరిశ్రమకు ఎక్కువస్థాయిలో నీటి అవసరం ఉన్నందున ఈ నీటిని ఎక్కడి నుంచి తీసుకొస్తారో మండల ప్రజలకు తెలియజేయాలని, దగ్గర్లో ఉన్న ప్రాజెక్టు నుంచి తీసుకొచ్చి రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారా లేక అత్యంత లోతుగా భూగర్భ జలాలు అడుగంటి విధంగా బోర్లు వేసి పక్కనున్న రైతుల బోర్లు పోయకుండా రైతన్నలని ముంచాలని ప్రయత్నం చేస్తానారా అని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అడుగుతుంది అని అన్నారు. కొన్నినెలలుగా గుగ్గిళ్ల, నరసింహులపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల ప్రజలు పోరాటాలు చేస్తున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలతో భవిష్యత్ లో అనర్థాలు కలుగుతాయని భావించి ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్న, ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం ఆపకుండ పనులు పూర్తి చేస్తుండడం అత్యంత దారుణం అని, ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి ఇథానాల్ ఫ్యాక్టరీ రద్దుకై సిపిఎం పార్టీ ప్రజల పక్షాన ఉద్యమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయిక్రిష్ణ, సంఘు ఎల్లయ్య, బొనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికై స్పెషల్ టాస్క్ ఫోర్స్ తనిఖీలు

## జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో నంబర్ 29( జనం సాక్షి):**
అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 12 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత ఆల్ప్రాజోలం 3 కిలోల 988 గ్రాములు, ఎండు గంజాయి 455.293 - కిలోలను, గంజాయి చాక్లెట్లు 33 కిలోల 450 గ్రాములు యన్డిపియస్ చట్ట ప్రకారం న్యాయస్థాన అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్. కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు తేది: 29.11.2024 నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ



కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత ఆల్ప్రాజోలం మరియు గంజాయి, గంజాయి చాక్లెట్లు విలువ సుమారు 19 లక్షల ,86,750/-రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మరియు కమిటీ సభ్యులైన అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్, సాయుధ దళ డిఎస్పీ. రంగ నాయక్, డీసీఆర్బీ సిఐ మధు సూదన్ గౌడ్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి , మెడికేర్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి ఆధ్వర్యంలో ఇట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యన్డిపియస్ యాక్ట్‌లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 12 కేసులలో నిల్వ ఉన్న ఆల్ఫాజోలం మరియు గంజాయి, గంజాయి చాక్లెట్లు ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో భాజపా నాయకుల ఉద్యమాన్ని ఆపలేరు



**జిన్నారం నవంబర్ 29(జనంసాక్షి)**
పటాన్ చెరువు నియోజకవర్గం ఉమ్మడి జిన్నారం మండలంలోని ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులను అలాగే జిన్నారం సర్కిల్ పరిధిలో మరియు గుమ్మడిదల మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ఆయా ప్రాంతాలలోనే హైదరాబాదులోని మాసబ్ ట్యాంకు వద్ద బిజెపి పార్టీ మహాధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, భాజపా సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, పట్టణ జనరల్ సెక్రెటరీ అఖిల్, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి,గంగు రమేష్,సంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శి చిన్నం శెట్టి ఉదయ్ కుమార్, కావలి ఐలేష, డాక్టర్ లక్ష్మీనారాయణ తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేస్తుందని ఓబిసి జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. లాగిచర్ల బాధితులకు అండగా నిలిచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని గుమ్మడిదల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# ఎంఈవో కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా

**ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్**

**జోగిపేట, నవంబర్29( జనం సాక్షి):**
ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శు క్రవారం జోగిపేటలోని మండల విద్యాధికారి కార్యాలయం ముందు కాంట్రాక్టర్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ధర్నా చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఆర్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చారని,



ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. హనుమకొండలో సమస్యల కోసం దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన దీక్ష శిబిరానికి రేవంత్ రెడ్డి వచ్చి మద్దతు పలికి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, సీఎం అయ్యాక సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. పేస్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికీ అమలు కాలేదన్నారు. హామీలను అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మెకు వెళ్తామన్నారు. ఇప్పటికే విద్యాశాఖ కమిషనర్ కు సమ్మె నోటీసులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ఆంజనేయులు, సీఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శంకరమ్మ, పీఈటీలు నాగేందర్, శ్రీధర్, యాదయ్య, బాలరాజ్, గంగారం, కేజీబీవీ, సిఆర్ టిలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**కౌడిపల్లి నర్సాపూర్ 29 (జనం సాక్షి)**
మెదక్ జిల్లా నర్సాపూర్ రెవెన్యూ అధికారులు పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4,5 వార్డులలో ఆటో వ్యాపారి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐ-2 సిద్ధిరాం రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ అడగగా పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నది వాస్తవమేనని పట్టుకున్న బియ్యాన్ని పరిశీలించడానికి సివిల్ సప్లై అధికారులను సంప్రదించి బియ్యాన్ని పరిశీలించి,ఒకవేళ పిడిఎస్ బియ్యం కాకపోతే ఆటోను వదిలిపెడతామన్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.తాసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాసిల్దార్ మహేష్,ఆర్ఐ-2 సిద్దిరాంరెడ్డి ఉన్నారు.



# రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

ఇందులో ప్రదర్శించారు. ఇందులో 25 శాఖలకు చెందిన150 కి పైగా స్టాల్స్ ను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, సంబంధిత సంస్థలు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక రంగాలలో ప్రాముఖ్యత గల అంశాలను పొందు పరిచారు. ఈ సందర్భంగా జరిగిన రైతుపండుగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంటల బీమా పథకం పునరుద్ధరించడంతో పాటు భీమాకు 1,300 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాం పంటల బీమా పథకం లేక పోవడంతో గడిచిన పదేళ్లుగా రైతాంగం ఎంతగానో నష్ట పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ యావత్ భారతదేశంలోనే చారిత్రాత్మకమైనదిగా ఆయన అభివర్ణించారు. ఏక కాలంలో 22 లక్షల మంది రైతాంగానికి 18 వేల కోట్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. గతంలో రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం మొదటి ఐదు ఏళ్ళల్లో రైతులకు వడ్డీని మాఫీ చేసి చేతులు దులుపుకుందని, రెండోసారి అధికారంలోకి వచ్చిన మొదట్లో అరకొర నిధులిచ్చి ఎన్నికలు సమీపిస్తుండడంతో లబ్ది పొందేందుకు మాత్రమే రద్దు చేసిందని ఆయన ఎద్దేవాచేశారు. అనంతరం వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ తోటలతో రైతాంగం ఆర్థికాభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఫామాయిల్ తోటలు పెట్టుకుంటే ప్రభుత్వం అన్నీ తీర్లుగా ప్రోత్సాహం కల్పిస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన పూజల హరికృష్ణ

**సిద్ధిపేట బ్యూరో నవంబర్ 29 (జనంసాక్షి)**
సిద్దిపేట కాంగ్రెస్ పార్టి క్యాంపు కార్యాలయం లో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అనారోగ్య భాధితురాలు రాంసాగర్ గ్రామం న కు చెందిన తాడూరి చంద్రకళ వైద్య ఖర్చుల కొసం 27,000రూపాయల చెక్కును ఆమె భర్త తాడూరి రాములుకు కు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా హరికృష్ణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిది అంటే పేద మధ్య తరగుతుల నిధి అని అనారోగ్యం తో భాద పడుతున్న పేద మధ్య తరగతుల వారికి ఆర్థిక వేసులు బాటు అవుతుందని కాంగ్రెస్ రేవంత్ అన్న ప్రభుత్వం వైద్య ఆరోగ్యం నకు పెద్ద పీట వేస్తుందని గత తెరాస ప్రభుత్వం సీఎంర్ఫ్ చెక్కుల విషయం లో అవినీతి పాల్పడిందని విమర్శించారు మాది ప్రజా ప్రభుత్వం అని నా ద్రుష్టి కి తీసుకొని వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు గాని ఇంచార్జి మంత్రి శ్రీ మతి శ్రీ కొండ సురేఖ సహకారం తో భాదితులకు తక్షణమే అందచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపి కృష్ణ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంద పాండు అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి,రాజి రెడ్డి,అక్బర్ జనార్దన్ రెడ్డి, సీత బాలు వనజ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నేడు జిన్నారంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**జిన్నారం నవంబర్ 29 (జనంసాక్షి)**
పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో రంగరాములు గుట్టపై 30వ తారీఖున సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు జిన్నారం కోదండరామ ఆలయ కమిటీ చైర్మన్ భోజిరెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏట మాదిరిగానే కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గుట్టపై సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం సాంప్రదాయపరంగా వస్తుందన్నారు. ఈ యొక్క మహాక్రతువులలో గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు.

# రైతులను నట్టేట ముంచినందుకా కాంగ్రెస్ సంబరాలు

- దీక్షా దివస్ స్ఫూర్తితో తెలంగాణ వ్యతిరేకులను తరమాలి
- మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,నవంబర్29(జనంసాక్షి):** రుణమాఫీ,వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న ఏడాదికి రూ.12000, పంట పెట్టుబడికిచ్చే రైతుబంధును ఎగ్గొట్టి రైతాంగాన్ని నట్టేట ముంచినందుకు కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటున్నదా అంటూ మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక నాగవరం గ్రామ సమీపంలోని తెలంగాణ భవన్ ఆవరణలో బీఆర్ఎస్ దీక్షా దివస్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వెయ్యి కాళ్ళ జెర్రిలాంటి ఆంధ్ర నాయకులను ఎదిరించి కెసిఆర్ తెలంగాణ సాధించారని, దీక్ష దివస్ సాక్షిగా కెసిఆర్ పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు మరో సారి దీక్షా దివస్ చేపట్టాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. కెసిఆర్ కటౌట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉద్యమకాలం నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ పలువురు ఉద్యమకారులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చావు నోట్లో తల కాయపెట్టి తెలంగాణ సాధించారని కెసిఆర్ చేపట్టిన సుదీర్ఘ ఉద్యమములో దీక్ష దివస్ తెలంగాణ సకల జనులను ఏకం చేసిందని అన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు దీక్షా చేయాల్సిన పరిస్థితి మరోసారి వచ్చిందని అన్నారు. 14ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో తెలంగాణ సమగ్రాభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించుకుని ,10ఏండ్ల అధికారంలో కెసిఆర్ సంక్షేమ పథకాలలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుని రాజు కాదు బూజు పట్టిస్తున్న ప్రభుత్వం

## అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్‌లో జరిగే రైతు సదస్సుకు హాజరవుతూన్న సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం భగత్ సింగ్ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం అయినది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపికెస్)జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సదస్సులతో రైతు రాజు ఎలా అవుతాడు పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతును అప్పుల బూజు పట్టిస్తున్నరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఎన్నికల సందర్భంగా రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండ ప్రభుత్వం కాలయాపన చేయడం రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థం అవుతుందాన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల అమిస్తాపూర్‌లో మూడు రోజులపాటు రైతు సదస్సును ఏర్పాటు చేసి రైతు పండగ చేసుకోవాలని రైతుని రాజుని చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు బి నారాయణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివస్"కు న్యాల్‌కల్ బారాస శ్రేణులు..!

**న్యాల్ కల్, నవంబర్ 29, (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా, కంది గ్రామం, ఆర్డీఓ కార్యాలయానికి సమీపంలో శుక్రవారం చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని బారాస పార్టీ శ్రేణులు, తెలంగాణ వాదులు, యువకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎం. రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు తరలి వెళ్లారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రవి కుమార్, జడ్గొండ మారుతి, భూమ్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రవీణ్, ప్రభాకర్, నరసింహారెడ్డి, వీరారెడ్డి, శివరాజ్, ఉమేష్ పాటిల్, శివస్వామి, తదితరులు తరలి వెళ్లారు.

# గులాబీ జెండా ఎగరాలే

## దీక్షా దివస్ జిల్లా ఇంచార్జి దేవి ప్రసాద్ రావు



**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 29(జనంసాక్షి):** సంగారెడ్డి కంది బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ జిల్లా ఇంచార్జి దేవి ప్రసాద్ రావు సమక్షంలో వైభంగా దీక్షా దివస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఐబీ అమరవీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , దేవి ప్రసాద్ రావుపూలు వేసి నివాళి అర్పించారు. ఉద్యమం రోజునాటి కొన్ని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. ఉద్యమ కాలం నాటి చిత్రాలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండా ఎగరావేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలు వేసి, ఉద్యమ నాయకుడు కెసిఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, దేవి ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే లు చంటి క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డిలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజన్నారు. అనంతరం దేవి ప్రసాద్ రావు మాట్లాడుతూ రాదు అనుకున్న తెలంగాణను సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ నామరూపాలు లేకుండా చేస్తాం, కెసిఆర్ పేరు లేకుండ చేస్తాం అని కలలు కంటున్నారన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కెసిఆర్ చరిత్రను ఎవరు చేరపలేరు...రేవంత్ కు పాలనపై..సోయిలేదు అన్ని వర్గాల ప్రజలను గ్యారంటీలతో మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సంవత్సరంలోనే వ్యతిరేకత మొదలైంది.. కెసిఆర్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో జిల్లాలో గులాబీ జెండా ఎగరావేయాలని పిలుపునిచ్చారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ



**నారాయణఖేడ్: నవంబర్ 29 (జనం సాక్షి)** నారాయణఖేడ్ పట్టణ జూకల్ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ ని శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, ఎంఈఓ వెంకటేశంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్‌లోని కిచెన్ స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ తనిఖీ చేశారు. వంటకు వాడే సరుకులు,రైస్ క్వాలిటీ పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్‌లోని టాయిలెట్స్,క్యాంపస్ పరిసరాల నీట్ నెస్‌ని చూశారు. అనంతరం స్కూల్ స్టూడెంట్స్, ప్రిన్సిపల్ శ్రీను,స్టాఫ్‌తో కలిసి అధికారులు భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం స్టూడెంట్స్ కి క్వాలిటీ భోజనం పెట్టాలని, ఎప్పటికప్పుడు స్టూడెంట్స్‌కు వేడి ఆహారం వడ్డించేలా డిప్యూటీ వార్డెన్, ప్రిన్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టూడెంట్స్ తినే ఫుడ్ ముందు క్వాలిటీ చెక్ చేసిన తర్వాతనే స్టూడెంట్స్‌కు పెట్టాలని చెప్పారు.

# తడ్కల్‌లో కళ ప్రదర్శన



**కంగ్టి నవంబర్ 29 (జనం సాక్షి)** ప్రజా పాలన విజయోత్సవాలపై శుక్రవారం కళా ప్రదర్శనలు చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో టీం లీడర్ కోమ్మల శేఖర్ గౌడ్ నేతృత్వంలో ప్రదర్శనలు నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు రూ.500 కు వంటగ్యాస్ తదితర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మదన్ సింగ్, రవీందర్, రాజు, స్వప్న, శశిప్రియ, సాయిలు, ఆగమయ్య పాల్గొన్నారు.



# దీక్ష దివస్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**రాయికోడ్, నవంబర్ 29 (జనం సాక్షి)** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో శుక్రవారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి రాయికోడ్ మండలం బి ఆర్ ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాయికోడులో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వరము అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు తుకారం, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు, నాయకులు రాములు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆబేద్ అలీ, నాయకులు మల్లేశం, అంజి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# టీపీటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మర్పల్లి లక్ష్మయ్య..!



**సంగారెడ్డి ప్రతినిధి ,నవంబర్ 29, (జనం సాక్షి) :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మర్పల్లి లక్ష్మయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల హైదరాబాద్, ఆబిడ్స్ పరకాల హౌస్ లో జరిగిన టిపిటిఎఫ్ రాష్ట్రస్థాయి సమావేశంలో సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ (స్కూల్ అసిస్టెంట్) ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మర్పల్లి లక్ష్మయ్య యాదవ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఎన్నిక పట్ల జహీరాబాద్ ఉపాధ్యాయ సంఘం శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య కోసం శ్రమిస్తానని, గురుకుల విద్యాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రామచందర్ భీమవంశీ, సంఘం శ్రేణులు బుచ్చయ్య, నర్సింలు, మేకల శ్రీనివాస్, రాజు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.